బీఆర్ఎస్ అర్వపల్లి గ్రామశాఖ ఎన్నిక

నూతన కమిటీతో బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి, ఫిబ్రవరి 13: బీఆర్ఎస్ అర్వపల్లి గ్రామశాఖను మండల కేంద్రంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ సమక్షంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కట్టెల మల్లేశ్, ఉపాధ్యక్షుడిగా మామిడి సైదులు, ప్రధాన కార్యదర్శిగా బైరబోయిన సంతోశ్, సంయుక్త కార్యదర్శిగా ఆడెపు సురేశ్, కోశాధికారిగా కోమారి నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా బింగి మధు, కొప్పొజు వెంకన్న, కుంభం వెంకన్న, పులిచెర్ల సంపత్, బింగి సాయి, రవి, వర్కింగ్ ప్రెసిడెంట్గా కడారి నరేశ్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, కాపా వెంకటేశ్వరరావు, మామిడాల రాజలింగం, దావుల లింగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నాయకుడు సతీశ్

మాజీ మంత్రి హరీశ్‌రావుతో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు సతీశ్

పాలకవీడు, ఫిబ్రవరి 13: మండలంలోని యల్లాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు పెరుమాళ్ల సతీశ్ గురువారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా సతీశ్ విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని హరీశ్‌రావు సూచించినట్లు తెలిపారు. అధికారంలో లేకపోయినా కష్టపడి పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ప్రజా సమస్యలపై, కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిత్యం సోషల్ మీడియాలో ఎండగడుతుండడంపై తనను హరీశ్‌రావు అభినందించినట్లు తెలిపారు.

కల్నల్ సంతోశ్‌బాబు జయంతి సందర్భంగా రక్తదానం

రక్తదాన శిబిరంలో రెడ్‌క్రాస్, వాసవీ క్లబ్ సభ్యులు

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 13: కల్నల్ సంతోశ్ బాబు 42వ జయంతి సందర్భంగా గురువారం సూర్యాపేటలోని ఆయన విగ్రహం వద్ద ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యుడు తోట శ్యాంప్రసాద్, వాసవీ యూత్ క్లబ్ రీజియన్ సెక్రటరీ యామా సంతోశ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందమంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో సంతోశ్‌బాబు సతీమణి బిక్కుమళ్ల సంతోషి, వాసవీ యూత్ క్లబ్ అధ్యక్షుడు వెంపటి రవితేజ, వాసవీ క్లబ్ అధ్యక్షుడు మంచాల శ్రీనివాస్, ఎస్.రవీందర్, పబ్బతి వేణుమాధవ్, బిక్కుమళ్ల కృష్ణ, పబ్బతి ప్రవీణ్‌కుమార్, గుమ్మడవెల్లి శ్యాంసుందర్, మైల వరపు సంతోశ్, చల్ల లక్ష్మయ్య, తల్లాడ శ్రీనివాస్, గుండా శ్రీధర్, పీవీ.లక్ష్మీనారాయణ, శ్రీరంగం రాము, రతన్, తల్లాడ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

గరిడేపల్లి, ఫిబ్రవరి 13: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 20న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్‌ను గురువారం మండలంలోని వెలిదండ గ్రామంలో ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామశాఖ కార్యదర్శి మేకల కనకారావు, మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య, నాయకులు చనగాని పెద్ద సాంబయ్య, లక్ష్మయ్య, శ్రీను, వెంకటయ్య, నరేశ్, ముత్తయ్య, రేణుక, సంతోశ్, మల్లేశ్, వెంకటమ్మ, రాంబాబు, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

'సేవాలాల్ జయంతిని జయప్రదం చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ రాజునాయక్

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 13: ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లోని సంత్ సేవాలాల్ మహరాజ్ భవన్‌లో నిర్వహించే సేవాలాల్ 286వ జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) జిల్లా కన్వీనర్ భూక్యా రాజునాయక్ కోరారు. గురువారం సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన ఎల్‌హెచ్‌పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బంజారా ఉద్యోగులు, లంబాడా, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. సమావేశంలో లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధరావత్ మంగతనాయక్‌తో పాటు నాయకులు వెంకటేశ్, భూక్యా అశోక్, భూక్యా సురేశ్, భవిక్, హార్దిక్, రిషి, మధు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

GOLD FINANCE
★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన తీరులో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | తొలుపులే: 9182777638

రైతులు మార్కెట్లలో మద్దతు ధర పొందాలి

- వ్యవసాయ ఉత్పత్తులను 12 శాతం తేమ మించకుండా తీసుకురావాలి
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉప సంచాలకుడు అజ్మీరా రాజు

సూర్యాపేట మార్కెట్‌లో కంది పంటను పరిశీలిస్తున్న ఉప సంచాలకుడు రాజు

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 13: రైతులు వ్యవసాయ ఉత్పత్తులను 12 శాతం తేమ మించకుండా మార్కెట్‌కు తీసుకొస్తే ప్రభుత్వ మద్దతు ధర పొందొచ్చని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉప సంచాలకుడు అజ్మీరా రాజు అన్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌ను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, అడ్డిదారులతో మాట్లాడి పంటల ధరల వివరాలను తెలుసుకున్నారు. కంది పంటకు కనీస మద్దతు ధర రూ 7,550 ఉండగా, మార్కెట్‌లో ఎక్కువగా రూ.7,151, తక్కువగా రూ.4,789 ధర వస్తున్నట్లుగా గమనించి అధికారులకు పలు సూచనలు చేశారు. కందులకు మద్దతు ధర అందించేందుకు సూర్యాపేట, తిరుమలగిరి మార్కెట్లలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుల పంట వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కానందున కందుల కొనుగోళ్లలో సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఎక్కువ మంది రైతులు పత్తిలో అంతరపంటగా కందిని పండించడంతో వివరాలు నమోదు కాలేదని తెలిపారు. ఈ సమస్యకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు.

తిరుమలగిరి మార్కెట్ సందర్శన..

తిరుమలగిరి: తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌ను ఉప సంచాలకుడు రాజు సందర్శించి పంటలను పరిశీలించారు. రైతులు, వ్యాపారస్తులతో మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా మార్కెటింగ్ అధికారి కె.నాగేశ్వరశర్మ, ఉన్నతశ్రేణి కార్యదర్శి ఆర్.సంతోశ్ కుమార్, సూపర్‌వైజర్ అనిల్, మార్కెట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

22 టన్నుల యూరియా బ్లాక్

- ఫర్టిలైజర్ షాపు రికార్డులను సీజ్ చేసిన మండల వ్యవసాయాధికారి

ఫర్టిలైజర్ షాపులో యూరియా నిల్వలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి

తిరుమలగిరి, ఫిబ్రవరి 13: మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపుల్లో యూరియా నిల్వలను మండల వ్యవసాయాధికారి నాగేశ్వర్‌రావు గురువారం పరిశీలించారు. వరలక్ష్మి ఫర్టిలైజర్ షాపులో 22 టన్నుల యూరియా బ్లాక్ చేసినట్లు తేలడంతో స్టాక్ రికార్డులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొత్తం స్టాక్ 41.625 టన్నులు ఉండాల్సి ఉండగా, 62.865 టన్నులు ఉందని.. 22 టన్నుల యూరియా బ్లాక్ చేశారని తెలిపారు. స్టాక్ వివరాలతో పాటు బిల్లులు సక్రమంగా లేకపోవడంతో రికార్డులు సీజ్ చేశామని వెల్లడించారు. స్టాక్ బోర్డులో కూడా వివరాలు పొందుపర్చలేదని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : ఎస్ఐ అనిల్‌రెడ్డి

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ అనిల్‌రెడ్డి

కోదాడ రూరల్, ఫిబ్రవరి 13: యువత క్రీడల్లో రాణించాలని కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నల్లబండగూడెంలో చిన్నగట్టు జాతర సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో యరమాల బెంజిమెన్, కునుకుంట్ల రవికుమార్, కోటేశ్వరరావు, గోపి, యరమాల శ్రీను, యరమాల నాగార్జున, చేకూరి అప్పారావు, బాలయ్య పాల్గొన్నారు.

'టీబీ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి'

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సరోజ

గరిడేపల్లి, ఫిబ్రవరి 13: టీబీ నిక్షయ్ శివర్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఆర్.సరోజ కోరారు. గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 5 రోజుల పాటు క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 18న గరిడేపల్లి, 19న మంగాపురం, 20న గారకుంటతండా, 21న కాల్వపల్లి, 24న తాళ్లమల్కాపురం గ్రామాల్లో నిక్షయ్ శివర్ క్యాంపులను నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వారు, షుగర్ వ్యాధిగ్రస్తులు, సిగరెట్, బీడీ, ఆల్కహాల్ తీసుకునేవారు, గత 5 సంవత్సరాల కాలంలో టీబీ మందులు వాడిన వారు ఈ క్యాంపులకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. సమావేశంలో మండల వైద్యాధికారి వి.నరేశ్, తాసీల్దార్ బండ కవిత, సీనియర్ అసిస్టెంట్ మొయినుద్దీన్, హెల్త్ సూపర్‌వైజర్లు ఎన్.అంజయ్య, ఎం.వెంకటరమణ, ఏఎన్ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 13: స్వాతంత్ర్య సమరయోధురాలు, దేశంలో మొదటి మహిళా గవర్నర్ సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్‌లో గురువారం జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజినీ నాయుడు చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, వీరబాబు, సైదులు, జానకిరాములు, వెంకటేశ్వరరావు, మాధవి, జానయ్య, భానుమతి, యాదగిరి, శ్రీనివాసరావు, విజయలక్ష్మి, సరస్వతి, రషీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పెన్‌పహాడ్: పోలీస్ స్టేషన్‌లో ఇసుక ట్రాక్టర్లు

మోతె, ఫిబ్రవరి 13: మండలంలోని పాలేరు వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను గురువారం పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు. రాఘవాపురం గ్రామానికి చెందిన లింగయ్య, రంగాపురం తండాకు చెందిన గుగులోతు సురేశ్, బుజ్జి, పద్మ, పాచ్య నాయక్ తండాకు చెందిన హేమలకు చెందిన ట్రాక్టర్ల ద్వారా అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తుండడంతో వాటిని పట్టుకున్నట్లు వెల్లడించారు.

నేరేడుచర్ల: మండల పరిధి దాచారం గ్రామ సమీపంలోని మూసీ నది నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ రవీందర్ నాయక్ తెలిపారు. డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

పెన్‌పహాడ్: దోసపహాడ్ ఏటి నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న దోసపహాడ్ గ్రామానికి చెందిన మూడు ఇసుక ట్రాక్టర్లను అనంతారం అడ్డరోడ్డు వద్ద పట్టుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోపికృష్ణ తెలిపారు.

ఆత్మకూర్.ఎస్: మోతె మండలం రావికుంటతండా, ఆత్మకూర్.ఎస్ మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ వెల్లడించారు.

మద్దిరాల: మండలంలోని ముకుందాపురం శివారులో గల పాలేరు వాగు నుంచి ముకుందాపురం గ్రామానికి చెందిన రాకేశ్, మహిపాల్‌రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు తమ ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా ముకుందాపురం శివారులో పట్టుకొని ట్రాక్టర్లను సీజ్ చేసి యజమానులపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వీరన్న చెప్పారు.

ఆలయంలో కొబ్బరి చిప్పల సేకరణకు నేడు వేలం

మఠంపల్లి, ఫిబ్రవరి 13: మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కొబ్బరి చిప్పల సేకరణకు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు టెండర్ షెడ్యూల్ ధర రూ.1000 చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి

కోదాడ రూరల్, ఫిబ్రవరి 13: అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన పోలంపల్లి వీరయ్య (60) గురువారం కోదాడ పట్టణ పరిధి అనంతగిరి రోడ్డులోని షణ్ముఖ ఐటీఐ కళాశాల సమీపంలో తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి మృతిచెందాడు. మృతుడి మనవడు శివనితిన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పట్టణ ఎస్ఐ లింగయ్య తెలిపారు.

పుస్తెలతాడు చోరీ

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 13: వృద్ధురాలి మెడలోని పుస్తెలతాడు అపహరించిన ఘటన మండలంలోని దోసపహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. దోసపహాడ్‌కు చెందిన కీత పిచ్చమ్మ గురువారం ఉదయం పొలానికి నడుచుకుంటూ వెళ్తుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని పారిపోయారు. పిచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ కస్తాల గోపికృష్ణ వెల్లడించారు.

చిలుకూరు ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ

చిలుకూరు, ఫిబ్రవరి 13: చిలుకూరు ఎంపీడీఓగా హరిసింగ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నేరేడుచర్ల ఎంపీఓగా పనిచేసిన ఆయన చిలుకూరు మండలానికి పూర్తిస్థాయి ఎంపీడీఓగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

మిట్స్ కళాశాలలో హరితహారం

చిలుకూరు, ఫిబ్రవరి 13: మండల పరిధిలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన హరిత ఫౌండేషన్ సహకారంతో గురువారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పెద్ద సంఖ్యలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజశేఖర్, డాక్టర్ మంజూర్ హుస్సేన్, కళాశాల సెక్రటరీ మధిర ప్రీతిరెడ్డి, చైర్మన్ మధిర గౌతమ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కేశవరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

నూతనకల్, ఫిబ్రవరి 13: మండలంలోని తాళ్లసింగారం హైస్కూల్ విద్యార్థులు 40 మందికి అశోక్ చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షుడు పసుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి రాక్స్ వితరణ

ఆత్మకూర్.ఎస్, ఫిబ్రవరి 13: మండలంలోని నెమ్మికల్ గ్రామంలో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిరావు పూలే-అంబేద్కర్ గ్రంథాలయానికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకుడు తాళ్లపల్లి రామకృష్ణగౌడ్ గురువారం రూ.10 వేల విలువైన పుస్తక రాక్స్‌ను వితరణ చేశారు. కార్యక్రమంలో గంపల లింగయ్య, అద్దంకి రుషి, ప్రవీణ్, పవన్, మక్క అనంత్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి'

తరగతి గదిని పరిశీలిస్తున్న ఎంఈఓ వెంకటాచారి

మఠంపల్లి, ఫిబ్రవరి 13: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంఈఓ వెంకటాచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, వంట గది, తరగతి గదులు, బియ్యం తదితర సామగ్రిని పరిశీలించారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంఈఓ వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

సమాచారం కోసం వస్తే నిర్లక్ష్యపు సమాధానం

- వ్యవసాయాధికారులపై రైతుల ఆరోపణ

వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద అధికారుల కోసం ఎదురుచూస్తున్న రైతులు

మఠంపల్లి, ఫిబ్రవరి 13: రైతు భరోసా సమాచారం కోసం వస్తే వ్యవసాయశాఖ అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని పలువురు రైతులు ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద వారు విలేకరులతో మాట్లాడారు. రైతు భరోసా నిధులు తమ అకౌంట్‌లో జమకాక పోవడంతో సమాచారం కోసం వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చామని.. పలువురు అధికారులు అందుబాటులో లేకపోగా, ఉన్న వారు సరైన సమాధానం తెలపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెట్‌వర్క్ రావట్లేదని, సర్వర్ సమస్య ఉందని నిర్లక్ష్యంగా సమాధానాలు చెబుతున్నారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇసుక తరలించకుండా కందకం ఏర్పాటు

బిక్కేరు వాగు పరిధిలో కందకం తీయిస్తున్న తాసీల్దార్ హరిప్రసాద్

తిరుమలగిరి, ఫిబ్రవరి 13: తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం బిక్కేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగకుండా వాగు పరిధిలో గురువారం కందకం తీయించినట్లు తాసీల్దార్ హరిప్రసాద్ తెలిపారు. వాగు నుంచి రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల జాబితాపై ఆల్ పార్టీ మీటింగ్

నేరేడుచర్ల: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి

నేరేడుచర్ల, ఫిబ్రవరి 13: మండలంలో 7 ఎంపీటీసీ స్థానాలకు నిర్వహించే ఎన్నికల కోసం 42 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి తెలిపారు. పోలింగ్ కేంద్రాల జాబితాపై చర్చించేందుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో 22,411 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే ఈ నెల 14 వరకు తెలియజేయాలని కోరారు. 15న తుది జాబితా ప్రచురిస్తామని వెల్లడించారు. ఇన్‌చార్జి ఎంపీఓ వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, వివిధ పార్టీల నాయకులు కొనతం చిన్నవెంకటరెడ్డి, ధూళిపాళ ధనుంజయనాయుడు, సిరికొండ శ్రీను, ఇంజమూరి వెంకటయ్య, పాండునాయక్, మోదాల వెంకట్ సైదులు, మర్రి నాగేశ్వరరావు, కొమర్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల జాబితాపై వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీఓ లావణ్య సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో 7ఎంపీటీసీ స్థానాలకు గాను 37 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు. పలు పార్టీల నాయకులు చక్కెర వీరారెడ్డి, అబ్దుల్ నబీ, పోసనబోయిన హుస్సేన్ పాల్గొన్నారు.

మద్దిరాల: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పోలింగ్ బూత్‌ల ఏర్పాటుపై ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. పోలింగ్ బూత్‌లపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని సూచించారు.

నాగారం: ఎంపీడీఓ మారయ్య ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో పోలింగ్ స్టేషన్ల జాబితాపై సమావేశం నిర్వహించారు.

ఆర్థిక సాయం

రాజేశ్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న మేనేజర్ నరేశ్

హుజూర్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 13: మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన ఉల్లెందుల రాజేశ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. రాజేశ్ వైద్య ఖర్చుల నిమిత్తం గురువారం ముత్తూట్ ఫైనాన్స్ హుజూర్‌నగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ పి.నరేశ్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముత్తూట్ ఫైనాన్స్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, మౌలాలి, మాలోతు శంకర్, వడ్లానపు సత్యనారాయణ, వెంకన్న, లక్ష్మీనారాయణ, ఫరీద్, చక్కెర రామిరెడ్డి, ఉల్లెందుల అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దులో చెక్‌పోస్ట్ ఏర్పాటు

- ఆంధ్రా నుంచి కోళ్ల వాహనాలు రాకుండా చర్యలు